జనం కోసం..
అక్షర సమరం

ఇదీ సంగతి

సంపుటి: 5 - సంచిక: 87 | 22 నవంబర్ 2026 | ఆదివారం | 4 పేజీలు



చుట్టపు చూపుగా ఇన్‌చార్జి మంత్రి

● అభివృద్ధి, సంక్షేమాలపై సమగ్ర సమీక్ష కరవు ● యంత్రాంగానికి దిశానిర్దేశం చేసేదెవరు?

(జగదీష్ టేక్మాల్, ఇదీ సంగతి)

అభివృద్ధి పనుల పురోగతి సంక్షేమ పథకాలు అమలు కార్యాలను పర్యవేక్షించ డానికి క్యాబినెట్‌లో ఉండే మంత్రులు ఆయా జిల్లాలలకు ఇన్‌చార్జీ మంత్రులు గా నియమించడం ఆనవాయితీగా వస్తుంది. ఇన్‌చార్జీ మంత్రులకు నిధుల కేటాయింపులో కోటా కూడా కేటాయించారు. కొత్త కలెక్టరేట్‌లలో ఇన్‌చార్జీ మంత్రులకు ప్రత్యేక ఛాంబర్‌కు ఉండడానికి వసతి కూడా అందు బాటులోకి తెచ్చారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాకా ఇంచార్జ్ మంత్రి డమ్మీగా మారిపోయింది. గత పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యేలు నియంతల్లా వ్యవహరించారు. అసలు ఇంచార్జ్ మంత్రిని పట్టించుకునే వారే కాదు. కానీ ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేసామని బాకాలు ఉదుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రాగానే ఇంచార్జ్ మంత్రి నియామకం చేసింది. ఎలాగో క్యాబినెట్‌లో జిల్లాకు ప్రాతి నిధ్యమే లేకుండా పోవడంతో ఇంచార్జ్ మంత్రే దిక్కు అయ్యారు. కానీ దిగ్గజ నేతల ఓవర్ యాక్షన్‌లతో జూపల్లి ఇమడ లేకపోయారు. ఆయన తర్వాత గ్రామీణాభవృద్ధి మంత్రి సీతక్క ఇంచార్జ్ మంత్రిగా నియామకం అయ్యారు. ఆమెపై జిల్లా ప్రజానీకం ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. కానీ ఆమె కూడా జిల్లాకు చుట్టపు చూపుగా మారారు. ఆమె ఇంచార్జ్ మంత్రిగా నియామకం అయ్యాక అయిదు సార్లు జిల్లాకు వచ్చారు. ఎప్పుడు వచ్చిన ఆయా కార్యక్రమాలు పాల్గొన డం ఉరుకులు పరుగులుగా వెళ్లిపోతున్నారు. చాలా కాలం తరవాత జిల్లాకు రెండు రోజుల క్రితం వచ్చారు. భీమ్‌గల్, ముప్కాల్, ఆర్మూర్, నిజామాబాద్‌లో ఆయా కార్యక్రమాల్లో పీసీసీ చీఫ్ ఎమ్మెల్యేలతో కలిసి పాల్గొన్నారు. ఒకే రోజు దాదాపు ఎనిమిది కార్యక్రమాల్లో క్షణం తీరిక లేకుండా పాల్గొన్నారు. ముప్కాల్ లో పింఛన్ పంపిణీని అట్టహాసంగా మొదలు పెట్టారు. ఒక్క ఆర్మూర్ మీటింగ్ లోనే జిల్లా అభవృద్ధి మీద నాలుగు ముక్కలు మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన గత మూడేళ్ల కాలంలో ఆమె రెండో ఇంచార్జ్ మంత్రి. ఆమె ఇంచార్జ్‌గా నియామకం అయి ఏడాదిన్నర కాలం పూర్తీ అయింది. కానీ ఏనాడూ కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాలకు సంబంధించి సమగ్ర సమీక్షా జరగలేదు. అధికారంలోకి వచ్చిన మొదట్లో ఇంచార్జ్ మంత్రిగా జూపల్లి కృష్ణా రావు వుండే ఆయన కూడా ఏనాడు కామారెడ్డి నిజామాబాద్ జిల్లాల అధికారు లతో సమగ్ర సమీక్షా చేసిన దాఖలాలు లేవు. అసలు ఆయను సొంత పార్టీ ఎమ్మెల్యేలే ఏ మాత్రం పట్టించుకోలేదు. ఆ తర్వాత వచ్చిన సీతక్క కొంత లో కొంత ప్రభావం చూపిస్తారని భావించారు. అభవృద్ధి సంక్షేమ పథకాల అమలు చెయ్యడం జిల్లాను అగ్రభాగంలో నిలబెడుతారని భావించారు. కానీ ఆమెపై పెట్టుకున్న ఆశలు కూడా ఆవిరి అవుతున్నాయి. ఆమె కూడా సీరియస్‌గా పట్టించుకోవడం లేదనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం మార్క్ పథకాల సంగతి ఎలా ఉన్నా ఎల్‌నినో లాంటి విపత్తు విలయ తాండవ చేయబోతుంది. రాబోయే రోజుల్లో తాగు సాగు నీటి విపత్తుల తలెత్తే పరిస్థితి నెలకొంది. ఇందుకు తగ్గట్టుగా సమగ్ర కార్యాచరణతో ఎలా సమయటం కావా లో యంత్రాంగానికి దిశా నిర్దేశం చేయాల్సింది ఇంచార్జ్ మంత్రే. దీనితో ఆమె రెండు రోజుల పర్యటన నేపథ్యంలో ఎలినో విపత్తు నుంచి జిల్లా ప్రజలను ఎలా బయట పడెయ్యబోతుంది ఆమె యంత్రాంగానికి దిశా నిర్దేశం చేస్తారని భావించారు. కానీ ఒక రోజు పర్యటన అంత ఉరుకులు పరుగులుగా సాగింది. కలెక్టరేట్‌కు వచ్చినా ఆయా శాఖల ముఖ్య అధికారులతో మొక్కుబడిగా నైన భేటీ కాలేక పోయారు. అసలు ఆమె కలెక్టరేట్ వచ్చినా దాదాపు అరడజన్ మంది జిల్లా అధికారులు డుమ్మా కొట్టారు. ఆరు ఇన్‌చార్జీ మంత్రుల హామీల ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి అడపాదడపా కలెక్టరేట్‌కు వచ్చి హడావుడి చేసి వెళ్తున్నారు. అసలు ఆయా శాఖలో జరుగుతున్న వ్యవహారాలను పూర్తీ స్థాయిలో అడిగే నాథుడే లేకుండాపోయారు.

హైదారాబాద్ వచ్చిన ఏఐసీసీ ఇన్‌చార్జీ

(హైదరాబాద్, ఇదీ సంగతి)



తెలంగాణ వ్యవహారాల ఏఐసీసీ ఇంచార్జ్ గా నియామకం అయిన బిఎం సందీప్ కుమార్ ఆదివారం హైదారాబాద్ కు వచ్చారు.టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్, లు ఆయన కు శంషాబాద్ బాద్ ఎయిర్ పోర్టు లో ఘన స్వాగతం పలికారు. ఎంపీ అనిల్ యాదవ్, సీడబ్యూ సి సభ్యులు వంశీ చంద్ రెడ్డి, ఏఐసీసీ మాజీ కార్యదర్శి సంపత్ కుమార్, ప్రోటోకాల్ చైర్మన్, ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్, కాంగ్రెస్ నాయకులు రోహిన్ రెడ్డిలు ఇంచార్జ్‌ను కలిశారు.

నిర్మాణ భవనంపై నుంచి పడి కార్మికుడి మృతి

(నిజామాబాద్ క్రైం, ఇదీ సంగతి)



భవన నిర్మాణ పనుల్లో ప్రమాదవశాత్తు కాలు జారి కిందపడిన ఓ కార్మికుడు ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటన నిజామాబాద్ నగరంలోని ఒకటవ టౌన్ పరిధిలోని ఖోజా కాలనీలో శనివారం చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..నిజాం కాలనీకి చెందిన షేక్ నయీమ్ (52) కూలి పనుల నిమిత్తం ఖోజా కాలనీలోని అఫ్రఫ్‌కు చెందిన నూతన భవన నిర్మాణ పనులకు వెళ్లాడు. నాలుగో అంతస్తుకు ఇటుకలు చేరవేస్తున్న క్రమంలో మొదటి అంతస్తు వద్ద ప్రమాదవశాత్తు కాలు జారి కిందపడిపోయాడు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన నయీమ్‌ను స్థానికులు, తోటి కార్మికులు ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.